క్లుప్తంగా

కొండవీడులో ఈఎన్‌టీ వైద్యశిబిరం

- 215మందికి ఉచిత వైద్య పరీక్షలు
- శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండవీడు ఈఎన్‌టీ హాస్పిటల్‌లో గురువారం నిర్వహించిన ఉచిత ఈఎన్‌టీ వైద్యశిబిరంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.జగన్‌మోహన్‌రెడ్డి 215మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యశిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. తొలుత జాతీయ జెండాను ఎగుర వేశారు. హాజరైన పేషెంట్లకు రూ.2.15 లక్షల విలువైన ఉచిత వైద్య, రక్త, కెమోర, వినికిడి పరీక్షలు నిర్వహించి రూ.1.85 లక్షల విలువైన మందులను అందజేసినట్లు డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయనున్నట్లు తెలిపారు. శిభిర ప్రారంభంలో మాజీ కౌన్సిలర్ మస్తాన్‌వలి, రెడ్‌క్రాసు జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌బాబు, కోటిరెడ్డి పాల్గొనగా, వైద్యసేవలో డాక్టర్లు శ్రీ వర్షిణి, తులసీ, రామమోహనరెడ్డి, నాగేశ్వరరావు, సుదీర్‌చంద్ర, అజయ్, చంద్రబాబు సహాయ సహకారాలు అందజేశారు. ఆడియాలజీ పరీక్షలను మణికంఠ, భూలక్ష్మీ నిర్వహించారు. డైరెక్టర్ కోటిరెడ్డి, సీఇవో మస్తాన్‌రెడ్డి, మేనేజర్ మహేష్‌లు పర్యవేక్షించారు.

ఘనంగా ఎమ్మెల్సీ జన్మదినోత్సవం



చిలకలూరిపేటటౌన్: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ జన్మదినాన్ని గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టిన రోజున తిరుమలకు వెళ్లడంతో ముందుగానే పార్టీశ్రేణులకు సోషల్ మీడియా ద్వారా స్థానికంగా అందుబాటులో ఉండటం లేదని సమాచారం ఇచ్చారు. దీంతో పట్టణంలోని చీరాల రోడ్డులోని బాపూజీ వృద్ధాశ్రమంలో జన్మదిన కేక్‌ను కట్ చేసి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, ఏఎంఎం సుభాని, గేరా లింకన్, బైరా వెంకట కోటి, సాతులూరి కోటి, గ్రంధి ఆంజనేయులు, కల్లి వెంకటరెడ్డి

శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం: నాబార్డు వారి సౌజన్యంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడానికి జీవనోపాదులు పెంపొందించటానికి చర్యలు చేపట్టిందని నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సీఈవో నూకతోటి భగవన్‌దాసు అన్నారు. గురువారం మండల కేంద్రం శావల్యాపురంలో స్వయం సహాయక మహిళా సభ్యులకు ఎల్‌ఈడీ బల్బుల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భగవన్‌దాసు మాట్లాడుతూ తక్కువ విద్యుత్‌తో అధిక వెలుతురు నిచ్చే ఎల్‌ఈడీ బల్బ్‌లు తయారీ చేసే విధానంపై మహిళలకు 15 రోజుల పాటు శిక్షణ తరగతులు ఇస్తామని అనంతరం ఒక్కో మహిళ సభ్యురాలకు స్థానిక చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వారి ద్వారా రూ. 20 వేలు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. శిక్షణ తరగతులను చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజరు వలేటి శివకృష్ణ, ఏపీయం జి.వాసుబాబు తదితరులు సందర్శించి మహిళా సభ్యులకు సూచనలు సలహాలు వివరించారు

నేడు కోదండ రామాలయంలో వరలక్ష్మీ వ్రతాలు

నాదెండ్ల: గణపవరం నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు దర్శి అనిల్‌కుమార్, ఉమా మహేశ్వరశర్మ చెప్పారు. ఉదయం 10 గంటలకు జరిగే సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు భక్తులు పాల్గొనాలని కోరారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని పోట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సింగంశెట్టి అన్నపూర్ణమ్మ అన్నారు. గురువారం మండలంలోని పోట్లూరు గ్రామం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి ప్రదాత గ్రామవాసి వెంకట్రాయుడు-బిక్షావతి ట్రస్టు చైర్మన్ గడిపూడి వెంకట్రాయుడు పాల్గొని మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకోవటం దేవుడిచ్చిన వరమన్నారు. పేదరిక నిర్మూలన విద్య ద్వారానే సాధ్యమన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన పది మంది విద్యార్థులు చల్లా నంద కిషోరు, గడుపూడి వెంకట దినేష్, గడుపూడి ఛత్రపతి మనోజ్,మస్తాన్‌వలీ, రధీశ్వర్, శ్రీలక్ష్మి, లింగా శ్వేత పాల్గొన్నారు.



జెండాకు గౌరవ వందనం చేస్తున్న అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ



జెండా ఎగురవేస్తున్న అదనపు ఎస్పీ లక్ష్మీపతి



జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



కృష్ణవేణి డిగ్రీ కళాశాల స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపల్ నాతాని



కే-రిడ్జి పాఠశాలలో విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



శావల్యాపురంలో వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



రొంపిచర్లలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీపీ బాలనాగమ్మ



రొంపిచర్లలో జాతీయ జెండా ప్రదర్శన



మాల్కం విన్యాసాలు చేస్తున్న ఏఎంజీ విద్యార్థులు



లింగారావుపాలెం జెడ్పీహైస్కూల్స్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

- సమరయోధుల త్యాగాల స్మరణ
- జెండా ఎగురవేసి వందనం

నరసరావుపేట రూరల్: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురువేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. జేఎన్‌టీయూఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు జెండా వందనాన్ని నిర్వహించారు. విద్యార్థుల కవాతు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో పీడీ జి.జోసఫ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు.

స్వాతంత్ర్య సమయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారతదేశ మ్యాప్ ఆకారంలో ఏర్పడిన విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షేక్ కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు. ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జునరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భార్గవ భూషణ్‌రావు, డిప్లమో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శంకర భారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 23వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పార్వతి, ఎన్‌సీసీ ఆఫీసర్ ఎస్‌కె ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.

శావల్యాపురం: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మండలం కేంద్రం శావల్యాపురం, వేల్పూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.శావల్యాపురంలో జరిగిన సదస్సులో విద్యా కమిటీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్ జాతీయ పతకాన్ని అవిష్కరించి, మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళీ అర్పించారు.వేల్పూరులో జరిగిన సదస్సులో జెడ్పీటీసీ సభ్యురాలు పారా హైమావతి ట్రిబుల్ ఐటీ సీట్లు విద్యార్థులను అభినందించి గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ్డపాటి విజయలక్ష్మి,షేక్ మహాబుబ్ సుభాని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీసుస్టేషను, ప్రజాప్రతినిధులు అధికారులు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వేముల వెంకట నాగరాజు,ఎంపీడీవో కార్యాలయాలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, పోలీసు స్టేషనులో ఏఎస్సై కిషోరుకుమార్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మాణ్యం రాధాకృష్ణన్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ జవ్వాజీ నటరాజ్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు మద్దికుంట సాంబశివరావు, పుసులూరి లలితాకుమారి, శావల్యాపురంలో ప్రయాణికుల బస్టాండ్ ప్రాంగణంలో మాజీ సర్పంచ్ జుజ్జూరి ఏరామమూర్తిలు మూడు రంగుల త్రివర్ణ పతకాన్ని ఘనంగా అవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, డిప్యూటీ తహసీల్దారు పేరుసోముల నాసరయ్య, ఈవోపీఆర్‌డీ పి.సుగుణ, ఏపీవో రామారావు, సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాలల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ జాతీయా పతాకాలను ఎగురవేశారు.

గ్రామ స్వరాజ్యాన్ని టీడీపీ కూటమి నీరుగారుస్తోంది

నరసరావుపేట: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల ఏర్పాటు ద్వారా తీసుకొచ్చిన గ్రామ స్వరాజ్యాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం నీరు గారుస్తోందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బాగంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్దనున్న మహాత్మాగాంధీ విగ్రహం వద్దనున్న జాతీయ జెండాను ఆవిష్కరించి విగ్రహానికి, గుంటూరు రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈనాటి స్వతంత్రమని స్పష్టం చేశారు. ఉద్యమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ గాంధీ చేసిన త్యాగాలను గుర్తుచేశారు. గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లో ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థను నీరుగార్చే ప్రక్రియకు ప్రస్తుత ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో పనిచేసే 11మంది ఉద్యోగులను తగ్గించి కేవలం నలుగురు ఐదుగురితో పరిమితం చేస్తామని సంబంధిత మంత్రి చెప్పారన్నారు. ఆర్‌బీకేలను నీరుగార్చి కనీసం విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోయారన్నారు. అవసరమైన స్థాయిలో వాటిని నిల్వచేయలేదన్నారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెయ్యనాయుడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదని, విత్తనాలు దొరకక రైతులు ఇబ్బంది పడుతుంటే కనీసం ఒక ప్రకటన కూడా ఇవ్వలేదన్నారు. తల్లికి వందనానికి పంగనామం పెట్టారని, ఆ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఏడాదికి లేదని ఇప్పటికే ప్రకటించారన్నారు. దీనిపై ఆశతో బడులకు వెళ్లిన పిల్లలు ఇప్పుడు వెళ్లిపోతున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా గతేడాది ఇవ్వలేదని, ఈ ఏడాది ఇవ్వకపోవటం వలన రెండేళ్లు ఎగ్గొట్టారన్నారు.



పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

వచ్చే మూడేళ్లు ఇస్తారనే గ్యారెంటీ పోయిందన్నారు. ఆరోగ్యశ్రీని అమలు చేయలేమని ప్రైవేటు హాస్పిటళ్ల వారు అల్టీమేటం ఇచ్చారని, రూ.2500 కోట్ల బకాయిలకు గాను కేవలం రూ.200 కోట్లు ఇచ్చారన్నారు. ఇన్స్యూరెన్స్ కంపెనీకి ఇచ్చి ఆరోగ్యశ్రీని ఎత్తివేసేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనివలన ప్రజలు చాలా ఇబ్బంది పడతారన్నారు. మహానేత డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టి ఈ పథకం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుందని, దీనిని కనుమరుగు చేసే పనిలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో సైతం డబ్బులు కడితేనే వైద్యం చేసే ప్రక్రియను తీసుకొచ్చే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందన్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఈ విధానం ప్రవేశపెట్టి విఫలమైతేనే ఆరోగ్యశ్రీ వచ్చిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పడముత్తం చిట్టిబాబు, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ సుజాతపాల్, జిల్లా యూత్ అధ్యక్షులు పడాల శివారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మంజూర్, లక్ష్మీపద్మావతి, మాగులూరి రమణారెడ్డి, మూరబోయిన శీను, కందుల ఎజ్రా, మద్దిరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

బొల్లా ఆధ్వర్యంలో...



వినుకొండ(నూజెండ్ల): ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను సద్వినియోగించుకుని వారి అడుగుజాడల్లో నడవాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండావందనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.అంకారావు, మండల పరిషత్ కార్యాలయంలో పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ కె.పి. రవీంద్రబాబు, మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ ఎంసీ చైర్మన్లు, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచులు జాతీయజెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ నాయకుల, భరతమాత వేషధారణలు ఆకట్టుకున్నాయి. రొంపిచర్ల, గోగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు, ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేశారు.

100 అడుగుల జెండా ప్రదర్శన

రొంపిచర్ల: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక బీసీ కాలనీలో గల సెయింట్ ఫిలోమినాస్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 100 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు పాఠశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల జాతీయ నాయకులు, భరతమాత వేషధారణలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రదర్శనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు భరతమాతకీ జై అంటూ నినాదాలు చేశారు. ప్రదర్శన తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్న అనంతరం అక్కడ జాతీయ జెండాను తహసీల్దార్ జి.అంకారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలను చేబూని ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్ మాదిరాజు చంద్రశేఖర్ రావు, ప్రిన్సిపాల్ కె.పి. జైన్, వీఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

యడ్లపాడు: లింగారావుపాలెం జెడ్పీహైస్కూల్లో 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలాపన, నృత్యాలు స్ఫూర్తిదాయంగా చేశారు. అనంతరం అతిథులు పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణతలో ప్రతిభచూపిన విద్యార్థులకు రూ.60 వేలకు పైగా నగదు బహుమతుల్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ కరీమూన్, ఎంపీటీసీ తోకల వీరరాఘవయ్య, మాజీ జెడ్పీటీసీ కె సాయిబాబు, ఆర్టీసీ డిపోమేనేజర్ రాంబాబు, గ్రామపెద్దలు ఆలోకం పెద్దబ్బాయ్య, నంబూరి శ్రీహరిరావు, కృష్ణారావు, శివరామకృష్ణయ్య, గోగడ హరిబాబు, తోకల సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ జాన్‌సైదులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలల్లో, 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బత్తి రాములు,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏ.వీ.సుధాకర్, బండ్లమోటు పోలీస్‌స్టేషనులో ఎస్ఐ బాలకృష్ణల ఆధ్వర్యంలో త్రివర్ణపతాకం ఎగురవేసి జెండా వందనం చేశారు. అలాగే పలుపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జెండావందనం చేశారు. వెల్లటూరు జెడ్పీ పాఠశాలలో జాతీయభాష హిందీ సబ్జెక్టులో 93 మార్కులు సాధించిన ఎ.హిమబిందుకు రూ.3000 నగదు బహుమతిని ఎంఈవో పార్వతి అందజేశారు. అలాగే మండలస్థాయిలో 11 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

నరసరావుపేట టౌన్: ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. 13వ అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తి ఆశీర్వాదంపాల్, న్యాయవాద సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అడిషనల్ ఎస్పీ సి.హెచ్. లక్ష్మీపతి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సూపరింటెండెంట్ ఖాజా మోహిద్దీన్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తహసీల్దార్ వేణుగోపాల్ ఎగురవేశారు. అదే విధంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మంత్రునాయక్, కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో వేడుకలు

నరసరావుపేట ఈస్ట్: పట్టణంలోని విద్యాసంస్థల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొన్నారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ ప్రదర్శించిన సాహస కృత్యాలు అలరించాయి. కే-రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌లో మద్రాస్ ఫర్టిలైజర్స్ డైరెక్టర్ డాక్టర్ నల్లబోతు వెంకట్రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపల్ బర్నబాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్త జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస సాయి, పాలకవర్గ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు. వాగ్దేవి విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమాలలో కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ కపలవాయి రాజేంద్రప్రసాదు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో..

సీపీఐ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో...

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మానం సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుర్రం అప్పిరెడ్డి, కార్యదర్శి సి.సి.ఆదెయ్య, జాయింట్ సెక్రెటరీ పచ్చల నాగభూషణం, కృపాకరరావు, కంచుపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడులో....

యడ్లపాడు: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండంలోని జాతీయత భావం ఉట్టిపడింది. ఎటు చూసినా మువ్వెన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రతివ్యక్తి గుండెలపై త్రివర్ణ బ్యాడ్జీలు, నివాసాలు, వాహనాలపై పతాకాలు శోభిల్లాయి. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థల ప్రాంగణాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఉపాధ్యాయులు, అధికారులు,



యడ్లపాడులో జాతీయజెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న తహసీల్దార్ జె విజయశ్రీ

పొరులు విద్యార్థులతో కలిసి జాతీయగీతాల్ని ఆలపించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పి.రూన్సీ, రెవెన్యూ ఆఫీస్‌లో తహసీల్దార్ జె విజయశ్రీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వి.బాలకృష్ణ, జిల్లా విద్యాశిక్షణ సంస్థలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా, పాఠశాలల్లో సర్పంచ్‌లు, ఎస్ఎంసీ చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం దాతలు, ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను, అలాగే కొత్తగా ఎంపికైన ఎస్ఎంసీ చైర్మన్లను సత్కరించారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవం

సొలస, యడ్లపాడు గ్రామాల్లో ఆజాదీకా అమృత్ సరోవర్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నుంచి చెరువు వరకు జాతీయ జెండాలతో ర్యాలీగా వెళ్లి జెండా ఎగురవేసి స్వీట్లు పంచారు. మానవహారంగా ఏర్పడి విద్యార్థులచే హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించి, గ్రామపెద్దలు మొక్కలు నాటారు.

వినుకొండలో....

వినుకొండ(నూజెండ్ల): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు,ఇతర సంస్థల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్,కార్యాలంతోపాటు పలు గురుకుల పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జి.వీఆంజనేయులు పాల్గొని జాతీయజెండా ఆవిష్కరించారు. స్థానిక వినుకొండ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి ఎం.మహతి జాతాయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, న్యావవాదులు ఉద్యోగులు పాల్గొన్నారు. పట్టణంలోని గీతాంజలిహైస్కూల్ ,వివేకానంద హైస్కూళ్లలో విద్యార్ధినీవిద్యార్థులు జాతీయనాయకుల వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గీతమ్స్ పాఠశాలలో భారీ జాతీయ జెండా ఆకారంలో ముగ్గువేసి విద్యార్థులు జెండా చుట్టూ నిలబడి జాతీయగీతాలు ఆలపించారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, ఎంఈవో కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాదెండ్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏవీ రమణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జి పుల్లారావు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో శాంతకుమారి జెండా ఎగురవేశారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ పీఎంసీ చైర్మన్ సూరా శంకరరెడ్డి గతేడాది పదో తరగతి పరీక్షల్లో 500 పైబడి మార్కులు సాధించిన 36 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహక బహుమతి పంపిణీ చేశారు.

మహనీయుల త్యాగ ఫలితమే..

చిలకలూరిపేటటౌన్: మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. పురపాలక సంఘం, తహసీల్దార్ కార్యాలయం, మార్కెట్ సెంటర్, పండరీపురం బీఆర్‌ఐజీ పాఠశాల, గాంధీక్లబ్, టీడీపీ కార్యాలయాల్లో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అన్నారు. రాజ్యాంగం ఫలాలు ప్రతి ఒక్కరికీ దక్కేలా తమ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్



మోడ్రన్ కాంప్లెక్స్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

సీహెచ్ గోవిందరావు, తహసీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్, అర్బన్, రూరల్ సీఐలు పి.రమేష్, బి.సుబ్బానాయుడు ఆయా శాఖల్లోని అధికారులు పాల్గొన్నారు.



నాదెండ్లలో నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ రాణి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, అధికారులు



గీతమ్స్‌పాఠశాలలో భారీ జాతీ జెండా చుట్టూ విద్యార్థులు



వాగ్దేవి విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న డైరెక్టర్లు



బొల్లాపల్లిలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రాములు



తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు